# మైనర్ బాలికపై అత్యాచారం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధి నవలాకుల గార్డెన్స్‌లోని సరస్వతి శిశు మందిరం స్కూల్లో ఏడో తరగతి చదువుతున్న బాలికపై ఆ స్కూల్ వ్యాన డ్రైవర్ అమానుషంగా అత్యాచారం చేసి, ఆ బాలికను భయాందోళనలు గురి చేశాడని, వారి తల్లిదండ్రులకు అనుమానం వచ్చి బాలిక ను ప్రశ్నించగా పలుమార్లు అత్యాచారం చేశాడ ని బాలిక తల్లిదండ్రుల దగ్గర వాపోయింది. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.


నేటి దినపత్రిక

సూర్య

18వ వసంతంలోకి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం | 10 ఫిబ్రవరి 2025 | పేజీలు 8


## విజయమంటే ఒక గమ్యం కాదు..

# నిరంతర ప్రయాణం

- వివేకానంద విద్యా సంస్థలు దినదినాభివృద్ధి చెందాలి
- తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చండి
- విద్యార్థులకు సమయ పాలన అవసరం
- పరాజయం విజయానికి పునాది కావాలి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

చదువు పరీక్షల కోసం మాత్రమే కాదు. జీవితాన్ని నిర్మించుకోవడానికి ఒక శక్తివంతమైన ఆయుధమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. నెల్లూరులోని అనిల్ గార్డెన్స్‌లో జరిగిన వివేకానంద విద్యాసంస్థల 28వ వార్షికోత్సవ వేడుకలలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి వివేకానంద విద్యా సంస్థల ఫౌండర్స్ రాధాకృష్ణ, ఉషారాణి మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు చేస్తున్న సామాజిక సేవకు సంబంధించి ప్రదర్శించిన షార్ట్ ఫిల్మ్ విద్యార్థులను అలరించింది. వేదికపై ఆశీనులైన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి వివేకానంద విద్యాసంస్థల డైరెక్టర్ దినేష్ గజమాలతో ఘన సన్మానం చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థి దశ అనేది జీవితానికి ఒక బలమైన పునాదిని నిర్మించే సమయమన్నారు. జీవనం వేరు.. జీవితం వేరని, రెండిటినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆమె విద్యార్థినీ, విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. -మిగతా 2లో

## నిర్లక్ష్యానికి గురైన ఆత్మకూరును

# ప్రగతి పట్టాలెక్కిస్తా

- ప్రస్తుతానికి అభివృద్ధికి శ్రీకారం మాత్రమే
- ప్రగతిని పరుగుతీయిస్తా
- మంత్రి ఆనం వెల్లడి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

ఆత్మకూరు నియోజకవర్గం గత పదేళ్ళుగా అభివృద్ధికి నోచుకోకుండా నిర్లక్ష్యానికి గురైందని, గతంలో తాను మంజూరు చేయించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని, అభివృద్ధికి తాను శ్రీకారం చుట్టానని, మరింతగా ప్రగతిని పరుగులు తీయిస్తానని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మంత్రి ఆనం ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, మహ్మద్ ఫరూక్, బీసీ జనార్ధన్‌రెడ్డి, ఎస్.సవితలు ఆత్మకూరుకు విచ్చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రులు ప్రసంగించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. 2014 తరువాత ఆత్మకూరులో అభివృద్ధి నిల్ అని, ఇక్కడ ఎమ్మెల్యేలుగా ఉన్నవారు పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆత్మకూరు అభివృద్ధికి అనేక హామీలిచ్చారని, అందులో భాగంగా నిర్లక్ష్యంగా పనులు జరగని సోమశిల ప్రాజెక్టుకు ఆయన విచ్చేసి, తాను ఆయన దృష్టికి తీసుకెళ్ళి అప్రాన్ పనులు, ఆనం సంజీవరెడ్డి హైలెవల్ కెనాల్ విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు అక్కడికక్కడే ఆదేశాలిచ్చి నిధులు విడుదల చేయగా, పనులు వెంటనే ప్రారంభమయ్యాయన్నారు. ఎన్నికల సమయంలో -మిగతా 2లో

## దేవరపాలెం ప్రజలు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి

# అపూర్వ స్వాగతం



నెల్లూరు రూరల్ మండలంలోని దేవరపాలెం గ్రామంలో 29వ రోజు గడపగడపకు కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డికి గజమాలతో ఘన స్వాగతం పలికారు.

లోపల పేజీలో

## విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై

# గళమెత్తిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఒంగోలు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆదివారం తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరై ఉపాధ్యాయ, ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీకి ఒక బేసిక్ మోడల్ ప్రైమరీ స్కూల్ విధానాన్ని ప్రభుత్వం తీసుకువస్తుందని, అందులో కూడా 60 మంది పైగా విద్యార్థులు ఉంటేనే దాన్ని కొనసాగిస్తామని చెప్పడం సరికాదన్నారు. ఇలా తీసుకొస్తున్న తరుణంలో మిగిలిన ప్రైమరీ స్కూళ్లలో చదువుతున్న 3, 4, 5 తరగతుల విద్యార్థులు ఒకే స్కూల్‌కు వెళ్లాలంటే ఇబ్బందులు తలెత్తవా.. అని ప్రశ్నించారు. అలాగే -మిగతా 2లో

# టీడీపీ జిల్లా సమన్వయ కమిటీ సమావేశం

- నామినేటెడ్ పదవుల్లో కొన్ని నియోజకవర్గాలకు కనీస న్యాయం ఏది ?
- పలు అంశాలపై వాడీవేడి చర్చ

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన జిల్లా టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా పార్టీ నూతన కార్యాలయం కోసం స్థల సేకరణ, నిర్మాణం, జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, పీఏసీఎస్ త్రిసభ్య, ఏఎంసీ, దేవాలయాలు, జిల్లాలో ఉన్న ఇతర నామినేటెడ్ పదవుల నియామకం, అధ్యక్షుల వారి అనుమతితో మరికొన్ని అంశాలు అజెండాగా సమావేశం సాగింది. కార్యక్రమంలో మంత్రులు ఎంఎండీ ఫరూక్, ఆనం రామనారాయణ రెడ్డి, నారాయణ, పొలిట్‌బ్యూరో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, ఇంటూరి నాగేశ్వరరావు, బీద రవిచంద్ర యాదవ్, కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డిలు పాల్గొన్నారు.




# బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఆందోళన



ఉదయగిరి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలోని పెద్దిరెడ్డిపల్లి, సీతారాంసాగర్ జలాశయాలకు నిధులు కేటాయించాలని సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ట్యాంక్ బండ్‌పై కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ.. గతేడాది వర్షాలు కూడా తక్కువగా కురవడంతో ఇప్పటికే చెరువుల్లో అరకొరగా ఉన్న నీరు అడుగంటుతుందన్నారు. సాగు చేసిన పంటలు చేతికందుతాయానన్న ఆందోళన రైతుల్లో నెలకొందన్నారు. ఫిబ్రవరి మాసంలోనే ఎండలు అధికంగా కాస్తుండడంతో రానున్న రోజుల్లో ప్రజలు తాగునీటి కష్టాలు ఎదుర్కొక తప్పదన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా పాలకులు, అధికారులు పెద్దిరెడ్డిపల్లి, సీతారాంసాగర్ జలాశయాలకు బడ్జెట్లో నిధులు కేటాయించేలా చర్యలు చేపట్టి త్వరితగతిన పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## దేవరపాలెం ప్రజలు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి అపూర్వ స్వాగతం



నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ : నెల్లూరు రూరల్ మండలంలోని దేవరపాలెం గ్రామంలో 29వ రోజు గడపగడపకు కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డికి గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించగలిగే సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చేస్తూ ముందుకు సాగారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తే ప్రజల వాస్తవిక సమస్యలు తెలుస్తాయని నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్ఫూర్తితో గడపగడపకు కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండలస్థాయి నాయకులు, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

పంచాయతీలో ఉన్న మిగిలిన ప్రైమరీ స్కూల్స్‌ని బేసిక్ ప్రైమరీ స్కూల్స్‌గా మార్చే ఆలోచన ఏమన్నా ఉందా.. తెలియజేయాలని కోరారు. బేసిక్ ప్రైమరీ స్కూల్స్‌ను ప్రభుత్వం పూర్తిగా తగ్గించేసి కేవలం ఒక పంచాయతీకి ఒక మోడల్ ప్రైమరీ స్కూల్ మాత్రమే ఉండాలన్న భావనను తీసుకురావడం సరికాదన్నారు. ప్రైమరీ స్కూళ్లను తగ్గించకుండా పిల్లలు వారి ఇంటి సమీపంలోని పాఠశాలలోనే చదువుకునే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తే బాగుంటుందన్నారు. దీనికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందిస్తూ.. మోడల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఒక కిలోమీటర్ కంటే ఎక్కువ దూరంలో ఉంటే విద్యార్థుల కోసం బేసిక్ ప్రైమరీ స్కూల్‌ను తప్పకుండా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# విజయమంటే ఒక గమ్యం కాదు.. నిరంతర ప్రయాణం





(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం విద్యార్థులుగా ఉన్న మీరందరూ సమాజాన్ని మార్చే నాయకులుగా, శాస్త్రవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా రాణించాలని ఆకాంక్షించారు. ఎప్పటికప్పుడు స్కిల్స్‌ను మెరుగు పరుచుకుంటేనే పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లగలమన్నారు. విద్యాబుద్ధులు నేర్పి మిమ్మల్ని ప్రయోజకులుగా తీర్చిదిద్దడానికి తల్లిదండ్రులు పడే తపనను అర్థం చేసుకోగలిగితే.. మీ పేరెంట్సే మీకు రోల్‌మోడల్ అవుతారని హితోపదేశం చేశారు. లక్ష్యాలపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని వివేకానంద విద్యా సంస్థల విద్యార్థినీ విద్యార్థులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆశీర్వచనాలు అందచేశారు.



# నిర్లక్ష్యానికి గురైన ఆత్మకూరును ప్రగతి పట్టాలెక్కిస్తా



(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడు, యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్‌బాబు ఇచ్చిన హామీలను ప్రజలు విశ్వసించి అధికారమివ్వగా, ఆ హామీల అమలుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఆత్మకూరు అభివృద్ధి గురించి పొంగూరు నారాయణ తదితరుల దృష్టికి తాను తీసుకెళ్ళగా వారు కూడా నిధుల మంజూరుకు హామీ ఇచ్చారన్నారు. అభివృద్ధి అనేది తెల్లచొక్కాలు వేసుకొని తిరగడం కాదని, ప్రజావసరాలను గుర్తించి నిధులు మంజూరు చేయించి అన్ని రంగాల్లో ప్రగతి సాధించమని రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో విద్య, వైద్యంలను మరింతగా మెరుగుపరచాలని, అందరికీ అవసరమైన రోడ్లు, భవనాలు తదితర మౌళిక వసతులు కల్పిస్తానని ఆనం వెల్లడించారు.

### అభివృద్ధికి ప్రాధాన్యం ఎన్డీయే ప్రభుత్వం : మంత్రి సవిత

ఎన్‌డిఏ ప్రభుత్వం అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తుందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో పెన్షన్లు నెలకు రూ.4 వేలు చెల్లిస్తున్నామని రాష్ట్ర మంత్రి సవిత పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్లు ధ్వంసం కాగా పట్టించుకోలేదని, తమ ప్రభుత్వం రోడ్లకు మరమ్మత్తులు చేపట్టి ఇప్పటికే 80 శాతం పూర్తి చేసిందన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా అత్యధికంగా సిమెంటు రోడ్లు వేయిస్తున్నామని ఆమె తెలిపారు. అన్నాక్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదలకు రూ.5లకే అన్నం పెట్టె బృహత్తర కార్యక్రమం అమలు చేస్తున్నామని, త్వరలో అమ్మకు వందనం, రైతు భరోసా అమలు చేస్తామని సవిత పేర్కొన్నారు.

### రోడ్లపై ప్రత్యేక దృష్టి : మంత్రి జనార్ధన్‌రెడ్డి

గత ప్రభుత్వ పాపాల ఫలితంగా రాష్ట్రంలో రోడ్లు అత్యంత దయనీయంగా తయారయ్యాయని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టగానే ముఖ్యమంత్రి రోడ్లపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. తొలుతగా రోడ్ల గుంటలు పూడ్చాలని, అనంతరం అధికంగా సిమెంటు రోడ్లు నిర్మాంచాలని నిర్ణయించగా, ఆ మేరకు 27 వేల కిలోమీటర్ల రోడ్లకు మరమ్మత్తులు ప్రారంభించగా.. ఇప్పటికే 18500 కిలోమీటర్ల రోడ్లు పూర్తయ్యాయన్నారు. వేలాది కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణాలు చేపట్టామని, చంద్రబాబునాయుడు శ్రద్ధతోనే జాతీయ రహదారులు బాగుపడ్డాయన్నారు. రోడ్ల మెరుగుకు, విస్తరణకు తాము ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు.

### దుర్మార్గపు పాలన సాగించిన వైసీపీ : మంత్రి నారాయణ

రాష్ట్రంలో గత వైసీపీ దుర్మార్గపు పాలన సాగించిందని, అనేక కేంద్ర ప్రభుత్వ నిధులను దారి మళ్ళించారని మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు పాలనా సమర్ధుడు, అనుభవం కలిగిన నేత అని, రాష్ట్రంలో అన్నింటిని చక్క బెడుతున్నారని ఆయన తెలిపారు. త్వరలో అనేక పథకాలు అమలు చేస్తామని, ఆత్మకూరులో తాగునీటికి, ఇతర మౌళిక వసతులకు నిధులు మంజూరు చేస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని టిడ్కో గృహ సముదాయాల్లో రామాలయ నిర్మాణాలు చేపడతామని, ప్రథమంగా ఆత్మకూరులో శ్రీకారం చుట్టామన్నారు.

**నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రసంగిస్తూ..** ఆత్మకూరు అభివృద్ధికి తనవంతుగా సమకారమందిస్తానన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేసేలా ప్రత్యేకంగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో మంత్రి ఫరూక్, వక్ఫ్‌బోర్డు చైర్మెన్ అబ్దుల్‌అజీజ్, నుడా చైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంభం విజయరామిరెడ్డి (ఉదయగిరి), విజయమ్మ (బద్వేలు), మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, తెలుగుదేశం నాయకులు తాళ్లూరు గిరినాయుడు, ఆనం రంగమయూర్‌రెడ్డి, ఆనం కైవల్యారెడ్డి, పుట్టం బ్రహ్మానందరెడ్డి, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, దావా పెంచలరావు, పులిమి శైలజారెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు, సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఐదుమంది మంత్రుల ముమ్మర పర్యటన







**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాకామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రులు డాక్టర్ పొంగూరు నారాయణ, బీసీ జనార్ధన్‌రెడ్డి, సస్యంమహ్మద్‌ఫరూక్, ఎస్.సవిత, రాష్ట్ర వక్ఫ్, టిడ్కో చైర్మెన్లు అబ్దుల్ అజీజ్, వేములపాటి అజయ్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, నుడా చైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. స్థానిక టిడ్కో గృహసముదాయంలో 25లక్షల రూపాయలతో నిర్మించనున్న రామాలయ నిర్మాణానికి అర్చకుల వేదమంత్రాలమధ్య భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఇటీవలనే మంత్రి ఆనం చొరవతో నిర్మాణం పూర్తిచేసుకున్న ఆర్‌అండ్‌బి అతిథిగృహాన్ని మంత్రులు ప్రారంభించారు. అనంతరం మంత్రి ఆనం నిధులు 1.76లక్షల రూపాయలు మంజూరు చేయించిన పంచాయతీరాజ్ అతిథిగృహ నిర్మాణానికి మంత్రులు శంఖుస్థాపనగావించారు. తదుపరి రామనారాయణరెడ్డి మంజూరు చేయించిన బిసిబాలికల గురుకుల పాఠశాలను మంత్రులు ప్రారంభించారు. అత్యంత అట్టహాసంగా జరిగిన ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి, బీసీ సంక్షేమశాఖ, ఎండోమెంట్ శాఖల జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావనిలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి, బద్వేలు మాజీ ఎమ్మెల్యేలు కంభం విజయరామిరెడ్డి, విజయమ్మ, తెలుగుదేశం నాయకులు ఆనం రంగమయూర్‌రెడ్డి, ఆనం కైవల్యారెడ్డి, కొండ్రెడ్డి రితీష్‌రెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మండలాధ్యక్షుడు కేతా

## అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

వేణుగోపాల్‌రెడ్డి, సోమశిల ప్రాజెక్ట్ చైర్మెన్ వేలూరు కేశవచౌదరి, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్, బిజెపి నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, కుడుముల సుధాకర్‌రెడ్డి, కంది మల్లికార్జునరెడ్డి, తెలుగుదేశం నాయకులు తాళ్లూరు గిరినాయుడు, పుట్టం బ్రహ్మానందరెడ్డి, మెటుకూరు ధనుంజయరెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, చంద్రా వెంకటసుబ్బానాయుడు, సుంకర పెంచలచౌదరి (మండల టీడీపీ అధ్యక్షుడు), కేతా విజయభాస్కరరెడ్డి(మండల టిడిపి ప్రధానకార్యదర్శి), ఎల్.వి.రమణయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, మాదాల మస్తాన్‌నాయుడు (సాగునీటిసంఘ చైర్మెన్), తలచీరు బాబునాయుడు, కాటంరెడ్డి నారశింహారెడ్డి, ఏలూరు మాల్యాద్రి నాయుడు, గుండ్లపల్లి శ్రీనివాస యాదవ్, అబ్బూరు రమేష్‌నాయుడు, మెటుకూరు కృష్ణారెడ్డి, యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, దోర్నాదుల సురేష్‌బాబు, షేక్ రేష్మా, యర్రమల్లచిన్నారెడ్డి, తాతిరెడ్డి వీరారెడ్డి, గద్దె వీరరాఘవులునాయులు, షేక్ జిలానీబాషా, డాక్టర్ ఖాజామియా, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, మాదాల శ్రీనివాసులునాయుడు, షేక్ గౌస్‌బాషా, కొప్పోలు రమాదేవి, షేక్ మహబూబ్‌బాషా, గంధళ్ళ వేణు, పొడమేకల పెంచలయ్యాయాదవ్, దగ్గుమాటి శివకోటారెడ్డి, మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, తహశిల్దారు వి.సుధీర్, ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్, ఐసిడిఎస్ సిడిపివోలు పి.సునీలత (ఆత్మకూరు), ఎం.పద్మావతి (అనంతసాగరం), సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ, ఎన్.కె.నారాయణమ్మ, వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద సంఖ్యలో వైసీపీలో చేరిన యువత



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని 51వ డివిజన్కు సంబంధించిన యువత పెద్ద సంఖ్యలో నెల్లూరు రాంజీ నగర్ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. డివిజన్ నుంచి క్రొత్తగా ప్రకాశం చందు ఆధ్వర్యంలో యువత పెద్ద సంఖ్యలో వైసీపీలో చేరడం శుభ సూచికమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా ప్రతి కార్యకర్త సేవలు అందించాలని కోరారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే దిశగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సందీప్, కాయల వరప్రసాద్, సరిత, ప్రమీల, అన్నమ్మ, కరుణ, సుజాత, సతీష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయలక్ష్మి పార్థివ దేహానికి నివాళి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో వైసీపీ నాయకులు కోవూరు పచ్చిపాల రాధాకృష్ణ రెడ్డి సతీమణి విజయలక్ష్మి స్వర్గస్తులవడంతో విజయలక్ష్మి పార్థివ దేహానికి వైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయలక్ష్మి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. విజయలక్ష్మి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఆకాంక్షించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 5 మంది లబ్ధిదారులకు 4లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సహాయం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు.

# నలుగురు కౌన్సిలర్లు తెలుగుదేశంలో చేరిక

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్లు నలుగురు ఆదివారం మంత్రుల సమక్షంలో తెలుగుదేశం తీర్థంస్వీకరించారు. గతంలో ఇద్దరు టిడిపిలో స్థానిక నాయకుల సమక్షంలో చేరినా మళ్ళీ ఆదివారం ఇక్కడ పర్యటించిన మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, బీసీ జనార్ధన్‌రెడ్డి, ఫారూక్, సవితల సమక్షంలో పార్టీలో చేరారు. వైసీపీకి చెందిన కౌన్సిలర్లు పొడమేకల పెంచలయ్యాయాదవ్, షేక్ మహబూబ్‌బాషా, మొలబంటి రాజశేఖర్, ఇండిపెండెంట్ కౌన్సిలర్ దగ్గుమాటి శివకోటారెడ్డిలు తెలుగుదేశం తీర్థం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# ఆత్మకూరులో మంత్రులకు ఘనస్వాగతం


**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంఖుస్థాపనలు, ప్రారంభోత్స వాలకు విచ్చేసిన ఐదుమంది మంత్రులు, ముగ్గురు కార్పోరేషన్ ఛైర్మెన్లు, జెడ్పి ఛైర్మెన్, జిల్లా కలెక్టర్, ఎస్‌పిలకు ఘనస్వాగతం లభించింది. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డాక్టర్ పొంగూరు నారాయణ, బీసీ జనార్ధన్‌రెడ్డి, ఎస్.సవిత, మ్మద్ ఫరూక్, రాష్ట్ర టిడ్కో, వక్ఫ్ ఛైర్మెన్లు వేములపాటి అజయ్‌కుమార్, అబ్దుల్‌అజీజ్, జెడ్పి ఛైర్మెన్ ఆనం అరుణమ్మ, నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్‌పి కృష్ణకాంత్‌లు విచ్చేయగా వారికి ఘనస్వాగతం లబించింది. తొలుత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వారిని స్వాగతించారు. అనంతరం టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, ప్రజాప్రతినిధులు మంత్రులు, ఛైర్మెన్లను ఘనంగా స్వాగతించి సన్మానించారు. టిడ్కో గృహసముదాయం వద్ద అర్చకుల వేదమంత్రాలతో పూర్ణకుంభంతో వారిని స్వాగతించారు. కోలాటాల నృత్యాలతో, బ్యాండ్‌మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి, బిసిసంక్షేమశాఖ, ఎండోమెంట్ శాఖల జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావనిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి, బద్వేలు మాజీ ఎమ్మెల్యేలు కంభం విజయరామిరెడ్డి, విజయమ్మ, తెలుగుదేశం నాయకులు ఆనం రంగమయూర్‌రెడ్డి, ఆనం కైవల్యారెడ్డి, కొండ్రెడ్డి రితీష్‌రెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ ఛైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, సోమశిల ప్రాజెక్ట్ ఛైర్మెన్ వేలూరు కేశవచౌదరి, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్, బిజెపి నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, కుడుముల సుధాకర్‌రెడ్డి, కంది మల్లికార్జునరెడ్డి, తెలుగుదేశం నాయకులు తాళ్లూరు గిరినాయుడు, పుట్టం బ్రహ్మానందరెడ్డి, మెటుకూరు ధనుంజయరెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, చంద్రా వెంకటసుబ్బానాయుడు, సుంకర పెంచలచౌదరి (మండలటిడిపి అధ్యక్షుడు), కేతా విజయభాస్కరరెడ్డి (మండల టిడిపి ప్రధానకార్యదర్శి), ఎల్.వి.రమణయ్య, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, మాదాల మస్తాన్‌నాయుడు (సాగునీటిసంఘ ఛైర్మెన్), తలచీరు బాబునాయుడు, కాటంరెడ్డి నారశింహారెడ్డి, ఏలూరు మాల్యాద్రినాయుడు, గుండ్లపల్లి




శ్రీనివాసయాదవ్, అబ్బూరు రమేష్‌నాయుడు, మెటుకూరు కృష్ణారెడ్డి, యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, దోర్నాదుల సురేష్‌బాబు, షేక్ రేష్మా, యర్రమల్లచిన్నారెడ్డి, తాతిరెడ్డి వీరారెడ్డి, గద్దె వీరరాఘవులునాయులు, షేక్ జిలానీబాషా, డాక్టర్ ఖాజామియా, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, మాదాల శ్రీనివాసులునాయుడు, షేక్ గౌస్‌బాషా, కొపోల్లు రమాదేవి, షేక్ మహబూబ్‌బాషా, గంధళ్ళ వేణు, పొడమేకల పెంచలయ్యయాదవ్, దగ్గుమాటి శివకోటారెడ్డి, మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, తహశీల్దారు వి.సుధీర్, ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్, ఐసిడిఎస్ సిడిపివోలు పి.సునీలత (ఆత్మకూరు), ఎం.పద్మావతి (అనంతసాగరం), సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ, ఎన్.కె.నారాయణమ్మ, వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





















రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలో..

# స్టేట్ ఫస్ట్‌గా నిలిచిన నాగార్జున విద్యార్థిని




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని నాగార్జున ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థిని కాకులూరు రూపాళి రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచిందని ఆ పాఠశాల కరస్పాండెంట్ బి.సునీతారెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్.లక్ష్మీదుర్గ తెలిపారు. ఆదివారం విశ్వం ఎడ్యూటెక్ ఆధ్వర్యంలో విజయవాడలోని కళ్యాణ వేదికలో రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలు జరిగాయి. ఈనెల 2న నెల్లూరులో నిర్వహించిన జోనల్ స్థాయి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో కె.రూపాళి జూనియర్ అబాకస్ విభాగం పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్టేట్ ఫస్ట్‌గా నిలిచి ప్రథమ బహుమతితోపాటు, ప్రశంసాపత్రాన్ని ఆ సంస్థ సీఈఓ హరిచరణ్ చేతుల మీదుగా తల్లిదండ్రుల సమక్షంలో అందుకుంది. తమ పాఠశాలకు చెందిన గ్రామీణ ప్రాంతానికి చెందిన (పార్లపల్లి) విద్యార్థిని స్టేట్ ఫస్ట్‌గా నిలవడంతో పాఠశాల చీఫ్ అడ్వైజర్ సుబ్బారావు, డైరెక్టర్ ఏ చంద్రశేఖర్, జీఎన్ రెడ్డి, డీన్ సిహెచ్. కృష్ణ, ఏఓ జీవీఆర్ రూపాళిని అలాగే ఈ పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. గైడ్ చేసిన ఉపాధ్యాయునిలు ఎస్.వైష్ణవి, పవిత్ర, దౌలత్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఆయుష్‌కు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలి : డాక్టర్ మహేంద్ర యాదవ్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రజలలో ఆదరణ పెరుగుతున్న ఆయుర్వేద, యోగ, యునాని, హెూమియోపతి (ఆయుష్) వంటి వైద్య విధానాలకు రాబోయే రాష్ట్ర బడ్జెట్ లో ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి రాష్ట్రంలో ఆయుష్ ఉద్యోగ నియామకాలు, ఆయుష్ ఆస్పత్రుల నిర్మాణాలు చేపట్టాలని బీజేపీ నేత డాక్టర్ ఒంటేరు మహేంద్ర యాదవ్ అభిప్రాయ పడ్డారు. దీర్ఘకాలిక వ్యాధులలో ఎక్కువ శాతం మంది ప్రజలు సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆయుష్ వైద్యం వైపు మొగ్గు చూపుతున్నారని గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం ఆయుష్ వైద్యం అందేలా అన్ని 'పిహెచ్‌సి ఏరియా, జిల్లా ఆసుపత్రులలో ఆయుష్ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు రావాలని, రాష్ట్రంలో అన్ని ఆయుష్ వైద్య కళాశాలలలో కాలేజ్ హాస్పిటల్ అనుబంధంగా బస్సు సౌకర్యం ఏర్పాటు, మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇస్తూ ఆయుష్ వైద్యనికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని కోరారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన స్వర్ణాంధ్ర విజన్ 2047లో ఆయుష్‌కి ప్రత్యేక స్థానం కల్పించారని గుర్తు చేస్తూ ఆ మేరకు రాష్ట్ర బడ్జెట్‌లో ఆయుష్ శాఖకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని డాక్టర్ మహేంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఆయుష్‌లో కోట్ల రూపాయల నిధులు అవినీతి జరిగి ఆయుష్ అటక ఎక్కిందని గుర్తు చేశారు. కేంద్రంలో లాగా రాష్ట్రంలో కూడా ఆయుష్‌కి ప్రత్యేక మంత్రుత్వశాఖ (మినిస్ట్రీ) ఏర్పాటు చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# 5, 52వ డివిజన్‌ల వైసీపీ కార్యకర్తలతో ఎమ్మెల్సీ భేటీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రాంజీ నగర్ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని ఆదివారం 5వ డివిజన్ వైసీపీ నాయకులు వెట్టి సుకుమార్ ఆధ్వర్యంలో 5, 52వ డివిజన్ నుంచి యువత పెద్ద సంఖ్యలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు సమస్యలను చంద్రశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకు వచ్చారు. వాటి అన్నింటి కోసం రాబోయే రోజులలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కలిసి కట్టుగా పని చేస్తుందని వారికి తెలియచేశారు. అందరం కలిసికట్టుగా పనిచేసి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హంజా హుసేని, జిల్లా యువజన అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, మాజీ ఏఎంసీ చైర్మన్ పెర్నెటి కోటేశ్వర రెడ్డి, మైనార్టీ నాయకులు ఎస్దానీ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ జిల్లా అధ్యక్షున్ని కలిసిన రూరల్ నాయకులు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులుగా నియమితులైన వారందరూ ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డిని, నెల్లూరు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్‌ని శాలువాలతో పుష్ప గుచ్ఛంలతో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థికి ఆర్థికసాయం



**కలిగిరి, మేజర్‌న్యూస్ :** కలిగిరి మండలం కలిగిరి గ్రామంలో నివసిస్తున్నటువంటి పెద్దికుప్ప నరసింహారావు, మాధవిల కుమారుడు పెద్దికుప్ప మహిత్ కలిగిరి మండలంలో ఈస్ట్‌హుడ్ స్కూల్లో పదవ తరగతి చదువుతూ చదువులోనే కాకుండా క్రీడల్లోనూ రాణిస్తూ జంప్ రోప్ కాంపిటీషన్లో రాష్ట్ర స్థాయిలో తమ సత్తా చాటి నేషనల్ కాంపిటీషన్లో పాల్గొనందుకు ఈనెల 13, 14, 15వ తేదీలలో నాసిక్‌లో జరగబోయే నేషనల్ స్థాయి జంప్ రోప్ కాంపిటీషన్లో పాల్గొన్నందుకు వెళుతున్నటువంటి మహిత్‌కు మన బలిజ చేయూత ఫౌండేషన్ ద్వారా ఆదివారం సాయంత్రం 5గంటలకు తన ఖర్చులు నిమిత్తం రూ.7వేల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో బలిజ చేయూత ఫౌండేషన్ సభ్యులు ఊస మాల్యాద్రి, నిశంకర సురేష్, కృష్ణంశెట్టి దిలీప్ కుమార్, చిరంజీవి, నాగేంద్ర, పిఈటి మాస్టర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణపట్నం పోలేరమ్మ రోడ్డు మార్గంలో అవస్థలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కృష్ణపట్నం గ్రామ దేవత మొలకపోలేరమ్మ ఆలయానికి వెళ్లే రోడ్డు మార్గంలో భక్తులకు అవస్థలు తప్పడం లేదు. ఈ రోడ్డు మార్గంలో అక్కడక్కడ గుంటలు ఏర్పడి ఉన్నాయి. దీనివల్ల భక్తుల వాహనాలు గుంటలో పడిపోతున్నాయి. అమ్మవారి ఆలయానికి వెళ్లే మార్గం అద్వానంగా ఉంటే అధికారులు ఎవరు కూడా దృష్టి పెట్టడం లేదు అని గ్రామస్తులు అంటున్నారు. ప్రతిరోజు భక్తులు పోలేరమ్మ తల్లి దర్శనానికి వస్తుంటారు. అదేవిధంగా పొంగళ్ళు కూడా పొంగిస్తూ ఉంటారు. చరిత్ర కలిగి ఉన్న ఈ ఆలయానికి రోడ్డు మార్గాన్ని బాగు చేయాలని భక్తులు తో పాటు గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్థనలు




**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సర్వమత ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తొలుత ఆశ్రమ కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి, ఎన్.రాఘవరెడ్డి మహాత్మా గాంధీ విగ్రహానికి, ఆశ్రమ స్థలదాత పొనక కనకమ విగ్రహానికి పట్టు వస్త్రం, నూలు మాల సమర్పించారు. ఈ సందర్భంగా ఆశ్రమ కమిటీ సభ్యులు గంపల మంజుల విద్యార్థులకు ఆశ్రమ స్థల దాత స్వతంత్ర సమరయోధురాలు పొనక కనకమ్మ జీవిత విశేషాల గురించి వివరించారు. అనంతరం పిల్లలకు తినుబండారాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం అంటే ఓ లోతైన పరిశీలన !

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** అసలు సనాతన ధర్మం అంటే ఏమిటి? దీన్ని ఎలా వ్యాప్తి చేయాలి? అన్న విషయాలను తెలుసుకోండి. దానిని ఇంకో వేదాంత ప్రక్రియలా కాకుండా, కొన్ని ప్రాథమిక జాగ్రత్తలు తీసుకుని ప్రజలలో జ్ఞానపిపాసను కలిగించేలా చేయాలని జగదీష్ వాసుదేవ్ (సద్గురు) సూచిస్తున్నారు.

### సనాతన ధర్మం గురించి ఆయన మాటల్లో..

మీరు విశ్వవిద్యాలయం అనే వేదిక మీదికి సనాతన ధర్మాన్ని తీసుకు వెళ్ళే ప్రయత్నం చేస్తున్నారు. నిజానికి మీరు అంతిమ ప్రక్రియను ఓ పరిమిత విద్యా వేదిక మీదికి తీసుకు వస్తున్నారు. ఈ పని చేసే సమయం ఆసన్నమైంది. అందులో సందేహము లేదు. అయితే దానిని ఇంకో వేదాంత ప్రక్రియలా కాకుండా, కొన్ని ప్రాథమిక జాగ్రత్తలు తీసుకుని ప్రజలలో జ్ఞానపిపాసను కలిగించేలా చేయాలి. సనాతన ధర్మ అంటే మీరు ఏదో ఒక విషయాన్ని నమ్మాలి, లేకపోతే మరణిస్తారు అని కాదు. అది అలాంటి సంస్కృతి కాదు. నేను ఏదన్న ఒక విషయం మీకు చెప్తే, దాని వల్ల మీలో మీరు ఊహించిన దానికంటే ఎక్కువ ప్రశ్నలు ఉదయించాలి. సనాతన ధర్మ ప్రక్రియ అంతా కూడా మీలో ప్రశ్నలను పెంచడం గురించే గానీ, సంసిద్ధముగా ఉన్న సమాధానాలను ఇవ్వడం గురించి కాదు. ప్రశ్నలు లేవనెత్తబడుతాయి. అలా లోతుగా ప్రశ్నించటం వలన మీరు సహజంగానే మీ మూలాన్ని కనుగొంటారు. ఆ కోణాన్ని తీసుకురావటం కోసం, అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ, ఇది మరొక వేదాంత పరమైన అధ్యయనంగా మారకుండా చూడటం చాలా ముఖ్యం.

అర్జునుడే తనకు తాను కొన్ని లక్షల ప్రశ్నలు వేసుకున్నాడు. మీరు కేవలం అది అనుసరిస్తే చాలు, అప్పుడు ఈ జీవితం ఇవ్వబడడంలోని మౌలిక ఉద్దేశం మీకు తెలుస్తుంది. భారతదేశంలో, అలాగే భారతదేశం వెలుపల ఉన్నవారిలో తమను తాము నిరూపించుకోవాలనే తహతహ వల్ల, ఎలాగైనా సాధించాలనే తాపత్రయం ఏర్పడింది. ఇతరులు తమను దాటి పోతారనే భావన కలుగుతోంది. అనాదిగా వస్తున్న జ్ఞానాన్ని



వారు అందరు అనుసరించవలసిన మరో పవిత్ర గ్రంథంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అది ఎన్నడూ మన మార్గం కాదు. మనందరం కూడా భగవద్గీతను పాటించాలని చెప్తున్నారు. అది సరికాదు. అర్జునుడే తనకు తాను కొన్ని లక్షల ప్రశ్నలు వేసుకున్నాడు. మీరు కేవలం అది అనుసరిస్తే చాలు. అప్పుడు ఈ జీవితం ఇవ్వడంలోని మౌలిక ఉద్దేశం మీకు తెలుస్తుంది.

ప్రాథమిక ఉద్దేశం జ్ఞానపిపాసను కలిగించడమే కావాలి గానీ, మనము చేసేవాటిని వేరే వారి మీద రుద్దటం కాదు. 'మన' అనే మార్గమే లేదు. మాకంటూ ప్రత్యేకమైన మార్గం లేదు. జీవితాన్ని ఒక విధంగా అమర్చుకుంటే, అది ఓ వ్యక్తి యొక్క, అలాగే సమాజం యొక్క శ్రేయస్సుకు ఉత్తమంగా పనిచేస్తుందని మనం కనుగొన్నాం. కాని "ఇంతే" అని మాత్రం చెప్పటం లేదు. ప్రతీ రోజు ప్రశ్నించవచ్చు–కొన్ని లక్షల ప్రశ్నలు అడగవచ్చు. మీరు ప్రశ్నలకు భయపడ్డారు అంటే, దాని అర్థం మీరు బలహీనమైన పునాదిపై నిలిచి ఉన్నారనే. నేను మూడు ప్రశ్నలు అడిగితే, అది కూలిపోతుంది. మీరు సత్యంలో ఉంటే, నేను మిమ్మలని కొన్ని లక్షల ప్రశ్నలు అడగవచ్చు – సమస్య ఏమిటి? మీరు అబద్ధంలో ఉంటేనే, ప్రశ్న అనేది సమస్య అవుతుంది. ఏ ప్రశ్న అయినా సరే ఎప్పటికీ తప్పు కాదు. సమాధానాలు మాత్రమే తప్పు కావచ్చు. కాబట్టి సనాతన ధర్మం యొక్క ఉద్దేశం విచారణా తత్వాన్ని ఉత్తేజ పరిచేదిగా ఉండాలే గానీ, మన ఆలోచనలని వేరే వారి మీద రుద్దేలా కాదు. ఏమయినప్పటికీ, ఆ విధంగా అది పనిచేయదు. ఈ గ్రహం మీద మానవ జీవితపు పునాదులను చెదరగొట్టే ఒక పెద్ద యుద్ధం లేదా ఉపద్రవం వస్తే తప్ప, రాబోయే యాభై సంవత్సరాలలో యోగా ఇతర మతాలన్నింటి కంటే కూడా ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. 'యోగా' అని చెప్పినప్పుడు మనం సనాతనధర్మ సిద్ధాంతం ఒక నిర్దిష్ట మార్గంలో సూచించే ప్రక్రియల గురించి మాట్లాడుతున్నాం.

మానవ చరిత్రలోనే మొట్టమొదటిసారి, మానవ మేధస్సు ముందెన్నడు లేని విధంగా చిగురిస్తూ ఉంది. చాలా కాలం వరకు, గ్రామాల్లో ఓ పెద్ద మనిషే మిగతావారి గురించి కూడా ఆలోచించే వారు. ఆ కాలము ఇప్పుడు పోయింది. త్వరలోనే ఎవరికీ వారు తమ సొంత పద్ధతుల్లో తమ గురించి తాము ఆలోచించుకుంటారు. ప్రతి ఒక్కరికి ప్రపంచంలో ఉన్నవన్ని అందుబాటులో ఉంటాయి. అది జరిగినప్పుడు, నేను చెప్పేది మీరు నమ్మాలి, లేకుంటే మీరు చనిపోతారు" అనే సిద్ధాంతం పనిచేయదు.

### 'హిందూ' అనే పదం ఒక భౌగోళిక గుర్తింపు నుండి వచ్చింది

స్వర్గంలో పరిష్కారాలు లభిస్తాయి అన్న సిద్ధాంతాలు పనికిరావు. తర్కానికి నిలబడని సిద్ధాంతాలు పని చేయవు. ప్రజలు ప్రతిదాని విషయంలో ఆచరణాత్మక పరిష్కారాలు కోరుకుం టారు. తర్కానికి నిలబడి, మీ జీవితంలో అమలు చేస్తే ఇప్పుడే ప్రభావం చూపే ఒక ఆచరణాత్మక పరిష్కారం మాత్రమే రాబోయే యాభై సంవత్సరాలలో పని చేస్తుంది. మనం చూడని ప్రదేశంలో ఎక్కడో లభించే పరిష్కారాన్ని మానవజాతి పట్టించుకోవడం చాలా చాలా తగ్గిపోతుంది. చుట్టూ ఏమి జరుగుతుందో తెలుసుకునే అవకాశం చాలా తక్కువగా ఉన్నప్పుడు మాత్రమే అలాంటి పరిష్కారాన్ని మానవజాతి పట్టించుకుంటుంది.

కాబట్టి సనాతన ధర్మాన్ని మళ్ళీ ముందుకు తీసుకురావడానికి తగిన సమయం ఇది. అది హిందూ మతం అని ప్రచారం కాకుండా చూడటం చాలా ముఖ్యం, ఎందుకంటే అది హిందూ మతం కాదు. హిందూ మతం అనే ఆలోచన ఒక విదేశీ ఆలోచన. ఆ ఆలోచన ఈ దేశంలో ఎప్పుడూ లేదు. 'హిందూ' అనే పదం ఒక భౌగోళిక గుర్తింపు నుండి వచ్చింది. హిమాలయాలూ, 'ఇందు సాగరం' మధ్య ఉన్న ప్రదేశాన్ని 'హిందూ' గా పిలిచారు. కావున సనాతన ధర్మాన్ని మళ్ళీ ముందుకు తీసుకురావడానికి తగిన సమయం ఇది. అది హిందూ మతం అని ప్రచారం కాకుండా చూడటం చాలా ముఖ్యం, ఎందుకంటే అది హిందూ మతం కాదు.

హిందూ మతం అనే ఆలోచన ఒక విదేశీ ఆలోచన. ఆ ఆలోచన ఈ దేశంలో ఎప్పుడూ లేదు. 'హిందూ' అనే పదం ఒక భౌగోళిక గుర్తింపు నుండి వచ్చింది. హిమాలయాలూ, 'ఇందు సాగరం' మధ్య ఉన్న ప్రదేశాన్ని 'హిందూ'గా పిలిచారు. భారతదేశంలో పుట్టిన ఒక వానపాముని 'ఒక హిందూ వానపాము' అని నేను అన్నానని భారతదేశంలోని జాతీయ మీడియాలో ఓ పెద్ద వివాదం చెలరేగింది. వాళ్ళు 'మీరెమంటున్నారు?' అని అడిగారు. అప్పుడు నేను మీరు ఆఫ్రికాలో జన్మించిన ఒక ఏనుగును ఆఫ్రికన్ ఏనుగు అని పిలుస్తారు. అలాగే హిందూస్థాన్‌లో జన్మించిన ఒక వానపాము హిందూ వానపాము అయింది. ఒక మిడతైనా, మీరైనా కూడా అంతే కదా. మీరు ఈ దేశంలో జన్మించారు,కాబట్టి మిమ్మల్ని 'హిందూ' అని పిలుస్తారు.' అన్నాను.

ఈ ప్రదేశపు భౌగోళిక లక్షణాల్ని బట్టే మేము గుర్తింపు పొందాము. హిమాలయాలూ, హిందూ మహాసముద్రం చేత రక్షించబడ్డాం కాబట్టే, 6వేల నుంచి 8వేల సంవత్సరాల పాటు మా సొంత మేధాశక్తితో ఆధ్యాత్మిక ప్రక్రియ, సంగీతము, గణితం, ఖగోళశాస్త్రాలను ఎవరి జోక్యం లేకపోవడం వల్ల అంత ఎత్తుకు తీసుకెళ్లగలిగే స్వేచ్ఛ మాకు లభించిందని మేము గ్రహించాము. ఈ రెండు భౌగోళిక అంశాల పట్ల మాకున్న ప్రగాఢమైన భక్తి వల్లే హిందు అని పిలవబడ్డాం. ఇవి లేకపోతే వేల సంవత్సరాలుగా అవిరామంగా పరిణామం చెందుతున్న ఈ సంస్కృతి ఉండేది కాదు అని సద్గురు వివరణగా చెప్పారు.

# ఎయిర్ పోర్ట్ నిర్మాణం త్వరలోనే చేపడుతాం

**● జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేరుస్తాం ● జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన నెల్లూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణం త్వరలోనే చేపడతామని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర మైనార్టీలు, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సంయుక్తంగా పేర్కొన్నారు. జిల్లాలోని ఆత్మకూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలకు విచ్చేసిన ఇన్‌చార్జ్ మంత్రి సాయంత్రానికి నెల్లూరు చేరుకొని జిల్లా మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణతోపాటు జిల్లాలోని ఇతర ఎమ్మెల్యేలు, నాయకులతో కలసి పార్టీ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో నెల్లూరు రూరల్, సర్వేపల్లి, కావలి, కందుకూరు శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్‌లతో జిల్లా అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గతంలోనే జిల్లాకు మంజూరైన



నెల్లూరు (దగదర్తి) ఎయిర్ పోర్ట్ నిర్మాణం త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. ఇప్పటికే సేకరించిన 750 ఎకరాల్లో రన్ వే నిర్మాణం చేయుటకు ఉన్నటువంటి అవకాశాల గురించి సమావేశం నుండే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో మాట్లాడగా, వాటిని పరిశీలించుటకు ప్రత్యేక బృందాన్ని పంపిస్తామని తెలిపారని వివరించారు. అదేవిధంగా కావలి నియోజకవర్గంలో బిట్రగుంట రైల్వేకి సంబంధించిన 950ఎకరాలు నిరుపయోగంగా ఉన్నాయని, అందులో లాజిస్టిక్ పార్కు ఏర్పాటు చేయవలసిందిగా కావలి ఎమ్మెల్యే కోరారని, అందుకు ఉన్న అవకాశాలను స్టడీ చేయవలసిందిగా జిల్లా కలెక్టర్‌ను ఆదేశించామన్నారు. జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో ముందుంచేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**బోగోలు, మేజర్‌న్యూస్ :** నందమూరి బాలకృష్ణ వీరాభిమాని, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ఆవుల సురేష్ మంజుల దంపతుల కుమారుడు ప్రతాప్ వివాహ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల టీడీపీ అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, లేల్లపల్లి సుధీర్, లక్కాకుల మాధవరావు, అశోక్ నాయుడు, పుచ్చకాయల రమేష్, చిలక జానకి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## పాడిరైతులకు బహుమతులు పంపిణీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పాడిరైతులకు నార్త్ మోపూరులో విజయ డెయిరీ పాలఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం వారి ఆధ్వర్యంలో గిఫ్ట్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పాడి రైతులకు బహుమతులను (గిఫ్ట్) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణమోహన్, పాడిరైతులు, డెయిరీ సీనియర్ నాయకులు శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవుల్లో పార్టీ అధిష్టానందే తుది నిర్ణయం

- మే నెలలో కడపలో మహానాడు
- జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నామినేటెడ్ పోస్టుల విషయంలో తుది నిర్ణయం పార్టీ అధిష్టానానిదేనాని పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన వారికి ప్రాధాన్యం ఉంటుందని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం మాట్లాడుతూ పార్టీ కష్ట కాలంలో పనిచేసిన వారందరికీ నామినేటెడ్ పోస్టులకు సంబంధించి ఒక ప్రాధాన్యత ఉంటుందన్నారు. త్వరలోనే నామినేటెడ్ పదవుల ప్రకటన ఉంటుందని అన్ని నియోజకవర్గాలకు సమన్యాయం చేస్తామన్నారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీ నాయకులు మధ్య మంచి సమన్వయం ఉందని మహానాడు నిర్వహణపై జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో చర్చించామన్నారు. మే నెలలో కడపలో ఈసారి మహానాడు ఉంటుందని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో టిడిపి నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# గుంపులుగా తిరుగుతున్న కుక్కలు



- వాహనాల వెంటపడి పరుగుపెట్టిస్తున్న వీధికుక్కలు
- గాయాలపాలవుతున్న చిన్నారులు, వాహనదారులు

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు గ్రామపంచాయతీ పరిధిలోని వరికుంటపాడు, జంగంరెడ్డిపల్లి గ్రామాలలో వీధి కుక్కలు ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. వీధులు, రహదారులు అనే తేడా లేకుండా గుంపులు, గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు, సైకిల్, ద్విచక్ర వాహనదారులను వెంబడించి పరుగుపెట్టిస్తున్నాయి. వీధికుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాత్రివేళల్లో రోడ్లపైకి గుంపు గుంపులుగా వచ్చి రోడ్లపై నుంచి వెళ్ళే వారిపై దాడులు చేస్తుండడంతో కుక్కలు కనబడితే చాలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ప్రతిరోజు మండలంలో ఎక్కడో ఒక చోట వీధి కుక్కల బారిన పడి గాయపడిన సంఘటన జరుగుతూనే ఉంది. ఏదైనా సంఘటన జరిగినప్పుడే స్పందించే అధికారులు తరువాత పట్టించుకోవడం లేదు. గ్రామ పంచాయతీ అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రభుత్వ పథకాలు పొందేందుకే ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు కార్డు

**కుప్పం, మేజర్‌న్యూస్:** దేశానికి అన్నం పెట్టేది రైతులే. వీరి సంక్షేమానికి ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయి. నేల తల్లినే నమ్ముకుని వ్యవసాయం సాగించే అన్నదాతలపై కొన్నిసార్లు వాతావరణం కత్తి దూస్తుంటుంది. అలాంటి వేళ వారిని ఆదుకునేందుకు, పథకాలు, సేవలు సక్రమంగా అందించేందుకు కొన్నిసార్లు క్షేత్రస్థాయిలో అడ్డంకులు ఎదురవుతున్నాయి. బాధితులెవరో గుర్తించేందుకు అవాంతరాలు తలెత్తుతున్నాయి. వాటన్నింటినీ అధిగమించి సేవలను సమర్థంగా, పారదర్శకంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంతో కలిసి.. కొత్త విధానం తెచ్చింది. ఇందులో రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య ఇస్తారు. ఈ సంఖ్య ఉన్న రైతును మాత్రమే రైతుగా గుర్తిస్తారు. ఈ సంఖ్య లేకపోతే, ఆ రైతుకి వచ్చే ఎలాంటి ప్రయోజనాలూ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రాష్ట్రంలోని ప్రతి రైతుకూ ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతి రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ఫార్మర్స్ రిజిస్ట్రీ పోర్టల్ నందు రైతు నమోదు కార్యక్రమంను ఫిబ్రవరి 10 నుండి చేపట్టడం జరుగుతుంది. దీని కొరకు రైతులు ఏమి చేయాలి?..అంటే రైతులు వెంటనే ఈ క్రింది విధంగా నమోదు చేసుకోవాలి:(1) రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్ కె) వద్దకు వెళ్లాలి.(2)మీ పేరు, ఊరు, ఆధార్ నంబర్, పట్టాదారు పాస్ బుక్కు , మరియు ఆధార్ కి లింక్ అయిన ఫోన్ నెంబర్ వివరాలను అందించాలి.(3)నమోదు ప్రక్రియ పూర్తయ్యాక మీరు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందుతారు. ప్రత్యామ్నాయంగా ఆర్ఎస్ కెకి వెళ్లలేకపోతే, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వివరాలు చెప్పండి. ఓటీపీ ద్వారా మీ నమోదు పూర్తి చేసుకోవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు.

### విశిష్ట గుర్తింపు సంఖ్య ఎందుకు అవసరం?

విశిష్ట గుర్తింపు సంఖ్య లేకపోతే మీరు ఈ పథకాలకు అర్హులు కాదు:1) పంటల బీమా,2) పీఎం కిసాన్ యోజన,3) పంటనష్ట పరిహారం, 4)అన్నదాత సుఖీభవ,5) వ్యవసాయ యంత్ర పరికరాలపై రాయితీలు కు అర్హులు కాదన్నారు. విశిష్ట గుర్తింపు సంఖ్య ఎలా భద్రంగా ఉంచాలి? ఆ సంఖ్యను ఫోన్లో సురక్షేతంగా భద్రపరచండి లేదా పేపర్ పై రాసి ఉంచుకోవాలి.గుర్తింపు సంఖ్యను మరిచిపోయినా, ఆర్ఎస్ కె కేంద్రానికి వెళ్లి మీ వివరాలతో తిరిగి పొందవచ్చు అని తెలిపారు. దీని వలన ప్రయోజనాలు..ఈ సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే ఈ సేవలు అందుతాయి: ప్రభుత్వం అందించే పథకాలు, పంటల బీమా, పంటనష్ట పరిహారం,వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు,వ్యవసాయ పరికరాలపై రాయితీలు వంటివి పొందవచ్చును అని తెలిపారు.రైతులందరూ వెంటనే ఫార్మర్ రిజిస్ట్రీ లో పేరును నమోదు చేసుకోవాలి..లేనిపక్షంలో ప్రభుత్వం అందించే పథకాల ప్రయోజనాలు పొందే అవకాశాలు కోల్పోతారు.ఈ విషయాలను ఇతర రైతులకు కూడా తెలియజేయాలను వారు కోరారు. 28 ఫిబ్రవరి 2025 లోపల నమోదు చేసుకోవాలని కుప్పం ఎమ్ ఏఓ తెలిపారు.

## రామచంద్రపురంలో ఉచిత వైద్య శిబిరం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ రామచంద్రపురంలో మెడికల్, ఎడ్యుకేషన్, అగ్రికల్చరల్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు నిర్వహించామని నిర్వాహకులు పి.తిరుపతిరెడ్డి తెలిపారు. 200 మందికి కంటి పరీక్షలు, దగ్గు, జలుబు, బిపి, తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా వైద్యశాల పి.తిరుపతి రెడ్డి, పల్లవి ఐ క్లినిక్ లలిత్ కుమార్, సామాజికవేత్త గండికోట సుధీర్ కుమార్, కరిష్మా, చైతన్యకుమార్ ప్రజలు పాల్గొన్నారు.

## పేదల అండగ ఉండటమే లక్ష్యం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పేద ప్రజలకు అండగా ఉండడమే తమ లక్ష్యమని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సెక్రెటరీ ఎస్.కె ఇంతియాజ్ తెలిపారు. ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనం స్వాతంత్రంగా జీవనం మన హక్కులను మనం కాపాడుకుంటున్నామంటే వెనుక మహాత్మాగాంధీ, మన దేశానికి రాజ్యాంగాన్ని రచించిన వారిలో ప్రముఖ భూమిక పోషించిన వారు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అయన రచించిన రాజ్యాంగమే నేటికీ మనల్ని ముందుకు నడిపిస్తోందన్నారు. అలాగే ఎందరో స్వాతంత్రసమరయోధులు కృషి కూడా ఉందన్నారు. పేదల హక్కులను హరించకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు తగిన సహాయం అందించాలని కోరారు. ప్రజలకు ఉన్న హక్కులపై అవగాహన కలిగించేందుకు తాను ఎల్లవేళల అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

## దళితులపై దాడి.. గాయాలు

**వి.కోట మేజర్‌న్యూస్:** మండలంలో దళితులపై దాడులు శృతిమించి పోతున్నాయి. ఆదివారం వేరువేరు ఘటనల్లో పలువురు దళితులపై అగ్రవర్ణాలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. వివరాల్లోకెళ్తే ముధరందొడ్డి గ్రామానికి చెందిన దళిత కుటుంబం లలితమ్మ వగైరాలకు ప్రభుత్వం సర్వేనెంబర్ 872/6లో విస్తీర్ణం 2.47, 874/3లో 0.70 సెంట్లు భూమికి పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేసింది. తరతరాలుగా ఈ భూమిలో పంటలు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఈ భూమిపై అగ్రవర్ణాలు కన్ను పడింది. ముదరం దొడ్డి గ్రామానికి చెందిన వెంకటాచలపతి రెడ్డి, గోపాల్ రెడ్డి, పద్మమ్మ వారి కుటుంబ సభ్యులు అర్థబలంతో రెవెన్యూ అధికారులను మభ్యపెట్టి రెవెన్యూ రికార్డుల్లో పేర్లు మార్పు చేసుకున్నారు. ఈ విషయమై 2017లో దళిత కుటుంబం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో అక్రమంగా పొందిన రికార్డులను రద్దు చేయాలని అప్పీలు వేశారు. విచారణ కొనసాగుతోంది. ఈ భూమిలో వర్షాధారపంటైన ఉలువను సాగు చేశారు. పంట నూర్పిడి దశకు చేరింది. పంట ఒబిటికీ దళిత కుటుంబం పొలానికి వెళ్ళింది. ఉలవ పంట ఉబిడి కార్యక్రమం చేపట్టారు. అప్పటికే కాపు కాసిన వెంకటాచలపతిరెడ్డి కుటుంబ వగైరాలు కర్రలతో మూకుమ్మడిగా దాడిచేసి గాయపరిచారు. బాధితులను గ్రామస్తులు వీ.కోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స అందించారు. దళితులపై దాడి చేసిన అగ్రవర్ణాలపై చర్యలు తీసుకోవాలని వారు వీకోట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై భారతీయ అంబేద్కర్ సేన బాధితులకు అండగా నిలచారు. కార్యక్రమంలో అంబేద్కర్ సేన నాయకులు వినోద్ గణపతి శ్రీనివాసులు దొరసామి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరం

- కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన 8నెలలలో 6సార్లు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేశాం
- సీఎం చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనసున్న ముఖ్యమంత్రి అని వేమిరెడ్డి దంపతులు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రశంసించారు. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్‌లోని విపిఆర్ నివాసంలో వేమిరెడ్డి దంపతుల చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు 18లక్షల 39వేల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన 8నెలల వ్యవధిలో కోవూరు నియోజకవర్గంలో ఇప్పటికి 6 సార్లు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేశామన్నారు. గతంలో సీఎంఆర్ఎఫ్‌కు అప్లై చేస్తే ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి వుండేదన్నారు. అనారోగ్య పీడితులు సహాయం ఆర్ధించి అప్లై చేసుకున్న వెంటనే మానవతా దృక్పధంతో మంజూరు చేస్తున్న ముఖమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, ఇందుకూరుపేట టిడిపి అధ్యక్షులు రావెళ్ల వీరేంద్రనాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, షేక్ జమీర్, ఆవుల వాసు, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# కాకాణిని కలిసిన రూరల్ నాయకులు, కార్యకర్తలు




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డిని నెల్లూరు రూరల్ ఇన్‌చార్జ్ ఆనం విజయకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పలువురు నాయకులు, కార్యకర్తలు కలిసి తమకు పార్టీలో పలు బాధ్యతలు అప్పజెప్పినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు మేరీగ మురళీధర్ తోపాటు, పలువురు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం కాకాణి మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులంతా ఐక్యమత్యంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు హామీలు అమలు చేయడంలో విఫలం కావడం, జగన్మోహన్‌రెడ్డి హామీలు అమలు చేసిన విధానంపై ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. కూటమి ప్రభుత్వం పాలన పట్ల 8నెలల కాలవ్యవధిలోనే ప్రజల్లో పెద్ద ఎత్తున వ్యతిరేకత ఏర్పడింది. జగన్మోహన్ రెడ్డి ప్రకటించినట్లుగా జగన్ 2.0తో కార్యకర్తలకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది. జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా తయారు చేసేందుకు అందరం కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు.

సూర్య
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9963827227

# దుర్గంపై గుప్తనిధుల తవ్వకాలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి దుర్గం కొండపై గుప్తనిధుల త్వకాలు జరుగుతున్నట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. శనివారం రాత్రి దుర్గంపై ఫ్లడ్ లైట్ల వెలుగులు కనిపించడంతో గుప్తనిధుల ముఠా సంచరిస్తున్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా దుర్గంపై పలుమార్లు ఓ ముఠా గుప్తనిధుల తవ్వకాలు చేపట్టి ప్రాణాలు సైతం పోగొట్టుకున్న సంఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మరలా గుప్తనిధుల తవ్వకాలు జరుగుతున్నట్లు పట్టణంలో దావనంలా ప్రచారం జరుగుతోంది. పోలీసులు సైతం తవ్వకాలపై ఆరా తీస్తున్నారు.

### పేద కుటుంబాలను ఆదుకుని

# మానవత్వం చాటుకున్న వీఆర్వో రాజేష్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని 36వ వార్డు చెరువు కట్ట గిరిజన కాలనీలో నిరుపేద గిరిజనుడైన వ్యక్తి తన బాగాస్వామిని కోల్పోయి ఆ కుటుంబం విషాదంలో ఉన్న విషయాన్ని అవార్డు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ తాత వెంకటేశ్వర్లు కావలి మండలం సిరిపురం గ్రామంలో వీఆర్వోగా పని చేస్తున్న కోమరగిరి రాజేష్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి వీఆర్వో రాజేష్ ఆదివారం ఆ కుటుంబానికి 25 కేజీలు బియ్యం, నిత్యవసర వస్తువులు, దుప్పటి, కొంత నగదును అందజేసి ఆ కుటుంబాన్ని ఆదుకొని, అలాగే ఆ కాలనీలో ఉన్న మరి కొంతమంది నిరుపేదలకు కూడా బియ్యం, నిత్యవసర వస్తువులు, దుప్పటి, నగదును అందజేసి ఆ కుటుంబాలను ఆదుకున్నారు. ఈ సందర్భంగా వీఆర్వో రాజేష్ మాట్లాడుతూ.. నిరుపేదలైన గిరిజనులు సామాజికంగా చైతన్యవంతులు అవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం అందిసున్న సంక్షేమ పథకాలను అందుకుని అర్ధకంగా ఉన్నత స్థాయికి ఎదగాలని వారు మనస్ఫూర్తిగా కోరారు. తదుపరి కూడా ఇలాంటి తాత వెంకటేశ్వర్లు లాంటి వ్యక్తులు ఎవరైనా పేద గిరిజనుల పరిస్థితి తన దృష్టికి తీసుకువస్తే అలాంటి నిరుపేదలను ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు తలియాకుల వెంకటేశ్వర్లు, ఎం.మాలకొండ రెడ్డి, శ్రీను, వీఆర్ఏ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల అభివృద్ధి, సంక్షేమం కాట్వాకు రెండుకళ్లు

- క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరణ
- కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయుల అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్ళుగా, హక్కులపరిరక్షణ, సమస్యల పరిష్కారం ఆశయంగా, విద్యాభివృద్ధి లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ కాపు ఉపాధ్యాయుల సంక్షేమసంఘం (ఏపీకాట్వా) కృషి చేస్తుందని కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఆత్మకూరులో కాట్వా డైరీలు, క్యాలెండర్లను కమతం సుబ్బారావు, అతిధిగా పాల్గొన్న రిటైర్డ్ ఎంపిడివో పి.రమేష్‌మోహన్‌బాబు, కాట్వా జిల్లా నాయకులు రామ్మోహన్‌రావు, హజరత్తయ్య, అనిల్‌కుమార్, శివయ్య, ఏపియుడబ్ల్యువో జిల్లా ఉపాధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య తదితరులు విడుదల చేశారు. ఆత్మకూరు నియోజకవర్గ కాట్వా కన్వీనర్ కొలగాని పెంచలయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అతిధులు ప్రసంగించారు. కాపు ఉద్యోగుల సంక్షేమసంఘం అచిరకాలంలోనే విశేషాదరణపొంది జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కమిటీలను ఏర్పాటు చేసుకొని ముందుకు సాగుతుందన్నారు. విద్యాభివృద్ధికి తమవంతుగా కృషిచేస్తున్నామని, ప్రతిభా విద్యార్థులు, పేద విద్యార్థులకు ఆర్థికసాయమందిస్తూ ప్రోత్సహిస్తున్నామని, ఉత్తమ ఉపాధ్యాయులను కూడా సన్మానించి ప్రోత్సహిస్తున్నామని కమతం సుబ్బారావు పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు అవసరమైన అన్ని వివరాలతోకూడిన నూతన సంవత్సర క్యాటెండర్లు, అందరికీ ఉపయోగకరంగా ఉండే వివరాలతో నూతన సంవత్సర క్యాటెండర్లను రూపొందించి జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు నలిశెట్టి జగదీశ్వరరావు, కాట్వా ప్రతినిధులు ఊచా చలపతి, పార్లపల్లి సుధాకర్‌రావు, అంకయ్య, టి.సి.వి సుబ్బయ్య, కె.అశోక్, శ్రీనివాసులు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆత్మకూరు కమిటీ తరపున కమతం సుబ్బారావు, రమేష్‌మోహన్‌బాబు, హజరత్తయ్య, అనిల్‌కుమార్‌లను ఘనంగా శాలువాలు, పుష్పగుచ్చాలతో సన్మానించారు.